TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ
7095686969
ఎడిటర్ : గుండ రాజు
96763 33440



RNI: TELTEL12349
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : | సంచిక : 35 | 27- 4 - 2024 శనివారం | పేజీలు : 6 | వెల.4/-

## తారాస్థాయికి చేరిన మాటల యుద్ధం

# సవాల్ కా జవాబ్





### హరీశ్ సవాల్ స్వీకరిస్తున్నా

**రెస్పాండ్ అయిన రేవంత్**

- పిచ్చి కాగితంపై కాదు.. స్పీకర్ ఫార్మెట్‌లో కావాలి
- రాజీనామా లేఖ సిద్ధం చేసుకో
- ఆగస్ట్ 15వ తేదీలోగా 2 లక్షల రుణమాఫీ చేస్తా
- ఎన్నికల ప్రచారంలో ఉండి గన్‌పార్క్‌కి రాలేకపోయా
- సీఎం రేవంత్ రెడ్డి

ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉండి గన్‌పార్క్‌కి రాలేకపోయానని, అయినా.. బీఆర్ఎస్ నేత హరీశ్ రావు సవాల్‌ను తాను స్వీకరిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్‌తో భేటీ తర్వాత మీడియాతో మాట్లాడారు. హరీశ్ రావు సవాల్‌ను తాను స్వీకరిస్తున్నట్లు స్పష్టం చేశారు. పంద్రాగస్టు లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని అన్నారు. హరీశ్‌రావు రాజీనామా లేఖను స్పీకర్ ఫార్మెట్‌లో సిద్ధంగా ఉంచుకోవాలని రివర్స్ చాలెంజ్ చేశారు. రైతుల సమస్యలు తీర్చేందుకు తాము ఉన్నామని.. తీర్చలేని పరిస్థితిలో అధికారం ఎందుకు అని రేవంత్ అన్నారు. తప్పకుండా రుణమాఫీ చేస్తామన్నారు. ఎన్నికల వేళ బీఆర్ఎస్, బీజేపీ చేసే కుట్రలను కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్స్ తిప్పికొట్టాలని సూచించారు. తెలంగాణలో ప్రభుత్వాన్ని కూల్చాలనే కుట్ర జరుగుతోందని మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు.

**బీజేపీ అంటే భారతీయ బ్రిటిష్ విధానం**

బీజేపీ అంటే.. భారతీయ బ్రిటీష్ విధానం అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. మోదీ, అమిత్ షా బ్రిటిష్ విధానంతో ముందుకు వెళ్తున్నారని కామెంట్ చేశారు. దేశంలో రిజర్వేషన్లు లేకుండా చేయాలనేదే వారి విధానమని అన్నారు. బీజేపీకి ఈ భావజాలం ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిందని ధ్వజమెత్తారు. రాజకీయ స్వార్థం కోసమే బీజేపీ ఇదంతా చేస్తోందన్నారు. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి.. అంతేగాని రోజూ రోడ్డుమీద దేవుడి పేరు చెప్పి ఓట్లు అడగటం వారికే చెల్లుతుందని విమర్శించారు.



**సెమీస్‌లో బీఆర్ఎస్‌ను ఓడించాం..ఫైనల్స్‌లో బీజేపీని చిత్తు చేస్తాం..**

పండుగలు వస్తే చాలు బీజేపీ సమస్యలు సృష్టించడానికి రెడీగా ఉంటుందని రేవంత్ అన్నారు. టెస్టులు, వన్డే మ్యాచ్‌లు ఆడే రోజులు ఇవి కాదని.. ఇప్పుడంతా టీ20 ట్రెండ్ నడుస్తోందన్నారు. సెమీ ఫైనల్‌లో కేసీఆర్‌ను ఓడించాం.. ఇక ఫైనల్లో మోదీని ఓడించబోతున్నట్లు చెప్పారు. ఈ ఎన్నికలలో 12నుంచి 14 లోక్ సభ స్థానాలలో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

### ప్రమాణంలో కూడా రేవంత్‌ది మోసమే

- రాజీనామా లేఖతో గన్ పార్క్ వద్దకు హరీశ్‌రావు
- రేవంత్ కోసం ఎదురు చూపు
- దేవుళ్లపై ప్రమాణంతో మరోసారి సీఎం మోసం
- ఆగస్ట్ 15 రుణమాఫీ అంటూ మరో కొత్త నాటకం
- సీఎం రాకపోవడంతో విమర్శలు చేసిన బీఆర్ఎస్ నేత



ఆగస్ట్ 15వ తేదీలోగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానన్న సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరించి, తన రాజీనామా పత్రంతో అమరుల స్తూపం వద్దకు ఎమ్మెల్యే హరీశ్ రావు చేరుకున్నారు.. స్పీకర్ ఫార్మేట్ లో రాసిన ఈ లేఖను నేరుగా స్పీకర్ కార్యాలయానికి హరీశ్ పంపారు. రేవంత్ ఎన్నికల హామీలు నెరవేర్చినట్లైతే తన రాజీనామాను ఆమోదించవలసినదిగా స్పీకర్ ను కోరారు. ఇదిలా ఉండగా.. ముందుగా నిర్ణయించిన సమయానికి అక్కడి చేరుకున్న హరీశ్, సీఎం రేవంత్ కోసం ఎదురు చూశారు.. అయన రాకపోయేసరికి మీడియాతో మాట్లాడుతూ.. దేవుళ్లపై ప్రమాణాలు చేసి ప్రజలను మోసం చేసేందుకు రేవంత్ యత్నిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నిజమైతే గన్ పార్క్ వద్దకు ముఖ్యమంత్రి రావాలని డిమాండ్ చేశారు.

**ఆగస్టు 15 లోగా గ్యారెంటీలన్నీ అమలు చేయాలి..**

ఆగస్టు 15లోగా రుణమాఫీ, ఆరు గ్యారంటీలు అమలు చేయాలని హరీశ్ రావు అన్నారు. హామీలు అమలు చేస్తే తాను స్పీకర్ ఫార్మంట్‌లో రాసిన రాజీనామా లేఖను స్పీకర్‌కు ఇస్తానని చెప్పారు. అమలు చేయకపోతే రేవంత్ రెడ్డి తన రాజీనామా లేఖను గవర్నర్‌కు ఇవ్వాలన్నారు. రాజీనామాకు ముందుకు రావట్లేదంటే ప్రజలను మోసగించినట్లేనని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయించడమే తమ కర్తవ్యమని వెల్లడించారు. ఆరు గ్యారంటీలపై తొలి సంతకం పెడతామని మోసగించారని అన్నారు. ప్రజలను మోసం చేసినందుకు గాను బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

**బాండు పేపర్లు అంటూ మాట తప్పారు..**

బాండు పేపర్లు, సోనియా పేరుతో లేఖ ఇచ్చి మాట తప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాండ్లకు కాలం చెల్లడంతో రేవంత్ ఇప్పుడు దేవుడిపై ప్రమాణాలు చేస్తున్నారని విమర్శించారు. తన ఎమ్మెల్యే పదవి కంటే ప్రజలకు మేలు జరిగితే మంచిదేనని చెప్పారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ, 6 గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరులో ఐదు గ్యారంటీలు అమలు చేశామని చెప్పడం బోగస్ అని విమర్శించారు. అంతకుముందు హరీష్ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో ఆయన హరీశ్ రావు అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్ వద్ద అనంతరం అమర వీరులకు నివాళులర్పించారు.

## ఆ పార్టీకి ఓటు వేస్తే బీజేపీకి వేసినట్లే..

**- పీఆర్ఎల్ఐకి జాతీయ హోదా తేని డీకే అరుణకు ఓటు వేయొద్దు**

**- రోడ్ షోలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్**

మహబూబ్‌నగర్



పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెసకు ఓటు వేస్తే.. బీజేపీకి వేసినట్లేనని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. మహబూబ్‌నగర్ పరిధిలో కాంగ్రెసకు మూడో స్థానమే వస్తుందని, ప్రధాన పోటీ బీఆర్ఎస్, బీజేపీకి మధ్యనే ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ అభ్యర్థి మన్నె శ్రీనివాసరెడ్డి తరపున కేసీఆర్ పాలమూరులో శుక్రవారం రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా క్లాక్ టవర్ చౌరస్తాలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. పాలమూరు ప్రజలు పొరపాటున కూడా కాంగ్రెసకు ఓటు వేయొద్దన్నారు. కాంగ్రెసకు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్లేనని గుర్తు చేశారు. వెనుకబడిన ప్రాంతంగా, పేద జిల్లాగా, వలసలు పోయిన జిల్లాగా పేరున్న మహబూబ్‌నగర్‌లో సాగు, తాగునీటి కోసం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నిర్మించుకుంటుంటే.. జాతీయ హోదా ఇవ్వాలని వందసార్లు ప్రధాన మంత్రి మోదీకి రాశానని, కానీ ఇవ్వలేదన్నారు. ఐదేళ్లుగా బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా ఉన్న డీకే అరుణ.. పాలమూరు-రంగారెడ్డి జాతీయ హోదాను సాధించలేదని ఆరోపించారు.

## జగిత్యాలలో మోదీ అదిరిపోయే స్పీచ్..!

### మోదీ ప్రసంగంలోని ముఖ్యాంశాలు..!



ఏపీ కోసం.. తెలంగాణ కోసం.. వికసిత్ భారత్ కోసం 400 సీట్లు కావాలి
400 దాటాలి.. బీజేపికి ఓటు వేయాలి.. అని తెలుగులో చెప్పిన మోదీ
తెలంగాణలో బీజేపీ ప్రభంజనంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కొట్టుకుపోతాయి
లోక్‌సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బీఆర్ఎస్ కనుమరుగవుతాయి
రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన గడ్డ తెలంగాణ
తెలంగాణను దోచుకున్న వారిని వదిలేది లేదు.. ఇది మోదీ గ్యారెంటీ
బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిపై కాంగ్రెస్ దర్యాప్తు చేయడం లేదు
కాళేశ్వరం అవినీతి విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కుమ్మక్కయ్యాయి
ఆ రెండు పార్టీలు నన్ను దూషించడమే పనిగా పెట్టుకున్నాయి
దొంగ అంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ నాపై విమర్శలు చేస్తున్నాయి
దేశంలో కుంభకోణాల వెనుకు కుటుంబపార్టీలే ఉన్నాయి.. అవేంటో మీకు తెలుసు
యూపీఏ హయాంలోని స్కామ్‌లను ఎకరువు పెట్టిన మోదీ
కుటుంబ పార్టీలు దేశాన్ని దోచుకునేందుకే రాజకీయాల చేస్తున్నాయి
కాళేశ్వరంలో అవినీతి చేసిన బీఆర్ఎస్.. లిక్కర్ స్కామ్‌లోనూ కమీషన్లు తీసుకుంది
మాకు అధికారం కంటే.. ప్రజా సంక్షేమమే ముఖ్యం
2 జీ స్పెక్ట్రమ్ కేసులో డీఎంకే పేరు బయటకు వచ్చింది.. అది కుటుంబ పార్టీనే..!
నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ పేరు బయటకు వచ్చింది.. అది కుటుంబ పార్టీనే! : మోదీ



## పసుపు రైతులకు మంచి రోజులు వచ్చేశాయ్..

### రికార్డు స్థాయిలో ధర

**నిజామాబాద్, మార్చి 14:**

పసుపు రైతులకు మంచి రోజులు వచ్చాయి. నిజామాబాద్ మార్కెట్‌లో రికార్డు స్థాయిలో పసుపు ధర పలికింది. క్వింటాల్ పసుపు ధర రూ.20 వేలు దాటింది. గురువారం రైతు మల్లయ్య క్వింటాల్ పసుపును రూ.20,150కు అమ్మాడు. దాదాపు 13 ఏళ్ళ తర్వాత పసుపు ధర రూ.16వేల దాటింది. 2011లో ఆల్ టైం రికార్డు ధర రూ.16,166 కాగా.. ఈరోజు ఆ దాన్ని బ్రేక్ చేస్తూ క్వింటాల్ పసుపు రూ.20వేలు పలికింది. కాగా.. ఈసీజన్‌లో పసుపు ధర రూ.20వేలు దాటుతోందంటూ గత కొన్నాళ్లుగా బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ చెబుతున్న మాట ఈరోజు నిజమైంది. పసుపు ధర భారీగా పలకడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




సమాచార హక్కు చట్టం-2005

## ప్రభుత్వ కార్యాలయంలో రికార్డులు తనిఖీకి కెమెరా, వీడియో, నిపుణుల సాయం తీసుకోవచ్చు.....



మన సాక్షి గొంతుక ఏప్రిల్ 26 ప్రతినిధి శిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

కీలక తీర్పులు :-

1)రికార్ధుల తనిఖీ సందర్బంగా.... దరఖాస్తుదారు కెమెరాలు, వీడియో ఫిలములు వినియోగించవచ్చని సంజయ్ సింగ్ వెర్షస్ ఢిల్లీ పి.డబెల్యూ.డి అప్పీలు (సంఖ్య :సిఐసి/డబ్ల్యూబీ/ఏ/2006/00144 తేది :3-8-2006)లో కేంద్ర సమాచార చీఫ్ కమిషనర్ వజహత్ హబీబుల్లా తీర్పు ఇచ్చారు. 2)దరఖాస్తుదారు కావాలనుకుంటే రికార్డులను ఫొటోలు, వీడియో తీసుకోవచ్చు, కేంద్ర సమాచార కమిషన్ తీర్పు సంఖ్య: సిఐసి/ఏటీ/సి/2006/00069 తేది : 31-1-2007

3)రికార్డుల్లోని సమాచారాన్ని అర్థం చేసుకునేందుకు నిపుణుల సాయం తీసుకోవచ్చు, కేంద్ర సమాచార కమిషన్ తీర్పు సంఖ్య : సిఐసి/ఎస్ జి/ఎ/2009/000601/3306

4)తనిఖీ తర్వాత దరఖాస్తుదారు రికార్డుల్లోని పత్రాల నాకళ్లు కావాలంటే.... ప్రజా సమాచారా అధికారి నిర్ధాషిత రుసుం తీసుకుని దరఖాస్తుదారు కోరిన సమాచారాన్ని తప్పాక ఇవ్వాల్సిందే. కేంద్ర సమాచార కమిషన్ తీర్పు సంఖ్య :సిఐసి/ఎస్ జి /ఎ/2011/001733/13970

5)దారిద్ర్యరేఖకు దిగువున ఉన్నవారు రికార్ధుల తనిఖీకి ఉచితంగా చేసుకోవచ్చు. ఇందుకు సంబందించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషన్ అప్పీల్ (సంఖ్య :2028/ఐసి-డిర్/2008, తేది :04-08-2008)లో తీర్పు ఇచ్చింది.సలహాలు సూచనలు కొరకు

సంప్రదించవలసిన ఫోన్ నెం 9885122005

FWO RTI రాష్ట్ర అధ్యక్షులు కొర్ర. కిషన్ నాయక్. ఫోన్ నెం 9885122005

## మల్లన్న దొనలో గుప్త నిధుల తవ్వకాలు

మన సాక్షి గొంతుక ఏప్రిల్ 26(చెన్నూర్)

చెన్నూర్ నియోజకవర్గం జైపూర్ మండలంలో వేలాల గ్రామం ప్రముఖ ప్రసిద్ది చెందిన వేలాల గట్టు మల్లన్న దొనలో రెండు రోజుల క్రితం గుప్త నిధుల కోసం తవకలు చేపట్టిన ఘటన ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది.గుట్ట పై ఉన్న గట్టు మల్లన్నస్వామి ధోనలో శివలింగాన్ని వదిలిపెట్టి పక్కన తవ్వకాలు చేపట్టినట్లు తెలుస్తుంది.ఆలయ సంబంధికులే తవ్వకాలు జరిపి అనుమానం రాకుండా మళ్ళీ యధాస్థితికి సిమెంట్ తో ఉందని స్థానికులు తెలిపారు.ఈ విషయం వారికి తెలియడంతో పోలీసులు విచారణ చెప్పటారు. ఈ విషయంపై జైపూర్ ఎస్ఐ శ్రీధర్ ని వివరణ కోరగా ఆలయ కమిటీ సభ్యులు ధ్వారా సమాచారం అందినట్లు తెలిపారు.విచారణ చెప్పట్టి నిందుతులను పట్టుకుంటామన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బాలు నాయక్




మన సాక్షి గొంతుక ఏప్రిల్ 26 ప్రతినిధి సి రందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండ మండలంలోని పలు వివాహా మహొత్సవ కార్యక్రమంలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్ . ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్ పి ఏ సి ఎస్ చైర్మన్ వేణుధర్ రెడీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య, డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బిక్కు నాయక్,బాల్నారి,సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## జే ఈ ఈ మెయిన్స్ లో క్వాలిఫైడ్ అయినా నవోదయ విద్యార్థి విజయ్

గజ్వేల్,ఏప్రిల్,26,
మనసాక్షి గొంతుక




జె ఈ ఈ మెయిన్స్ లో క్వాలిఫైడ్ అయినా నవోదయ ఎంపీసీ విద్యార్థి మరాఠీ విజయ్ 72.8734519 ఎస్సీ మాదిగ కు ర్యాంకు వచ్చినందుకు తల్లిదండ్రులు మరాఠీ వసంత,బాలచంద్రం అన్నయ్య వివేక్,వారి కుటుంబం సభ్యులు అందరూ చాలా సంతోషపడి స్వీట్లు పంచుకున్నారు.కష్టపడి చదివి ర్యాంకు సాధించిన విజయ్ నీ పలువురు అభినందించారు.

# ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం

### మంగీలాల్ చౌవాన్, కాంగ్రెస్ పార్టీ యువ జననాయకులు, ఖమ్మం జిల్లా

మన సాక్షి గొంతుక/తెలంగాణ బ్యూరో



ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఆర్ ఆర్ ఆర్ కి మద్దతుగా పాలు మండలలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు.ముందుగా గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ఖమ్మం పార్లమెంట్, అభ్యర్థి ఆర్ఆర్ఆర్ చెయ్యి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిస్తాయిఅని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల పథకాలకు ప్రభుత్వం ఆమోదం తెలిపిన విషయం ప్రతిపక్ష పార్టీ లు గుర్తు చేసుకోవాలన్నారు. అనవసరంగా ఆరు గ్యారంటీల పథకాలపై రాద్ధాంతం చేయడం మానుకోవాలన్నారు.

ఎన్నికల కోడ్ ముగియగానే ఆరు గ్యారంటీల పథకాలు అమలు చేయడానికి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మాట ఇస్తే మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ కానీ ప్రజలను మోసం చేసే పార్టీ కాదు అని ఈ సందర్భంగా నాయకులు మంగీలాల్ చౌవన్ తెలిపారు.

## పాములపర్తి ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం అందజేత

### -మర్కుక్ మండల్ ఎంపీపీ పాండు గౌడ్ జడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రం



గజ్వేల్,మర్కుక్,ఏప్రిల్,26,మనసాక్షి గొంతుక

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన ఎరుకలి భాగ్యమ్మ కూతురు కవిత వివాహానికి మర్కుక్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ )పాండు గౌడ్ జడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రంలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనవంతు చేతనైనా సాయం చేయడంలో సంతృప్తి కలుగుతుందనీ,ఆపద సంపదలలో తోడుగా ఉండడం మా భాద్యతయని అన్నారు.వారితో పాటుగా మేర వెంకటేష్,దొడ్డచారి, మల్లేశం,రాజు,శేఖర్ తదితరులు ఉన్నారు.

## రాగిడి లక్ష్మా రెడ్డి భారీ మెజార్టీ తో గెలిపించుకుందాం

### మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు



మన సాక్షి గొంతుక/రామంతపూర్

రామంతపూర్ డివిజన్, ఈ రొజు ఉదయం గాంధీనగర్,శ్రీరామా కాలనీ లో మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు అద్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ నియొజకవర్గ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపుకై ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముస్తాక్ -డివిజన్ ప్రెసిడెంట్,బిఆర్ఎస్ సినియర్ నాయకులు - రేపాక కుమారస్వామి,మధుసూదన్ రెడ్డి ,జంగయ్య,శ్రీనివాస్ రెడ్డి ,సురం శంకర్,బొసాని పవన్,జహంగీర్,డాన్ శ్రీను,శంకర్ అన్న ,మద్దూరి శ్రీనివాస్ ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి,ధనుంజయ్ , బాలకృష్ణ, రఫీ ,షరీఫ్, గౌడ్,సాగర్,రవి ,చేగురి శ్రీను ,టోనీ ,అపీల్ శ్రీనివాస్,గొపి చారీ ,వనంపల్లి శ్రీనివాస్ రెడ్డి , సంధ్య ,జానకి,స్వప్నా ,రాధమ్మ ,కుర్నలక్ష్మి,మంజుల ,భాగ్య ,సబితా,ఉద్యమకారులు, సీనియర్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలొ పాల్గొన్నారు...

## కళ్లెం గ్రామంలో బీజేపీ నాయకుల ఇంటింటి ప్రచారం

మన సాక్షి గొంతుక
ప్రతినిధి/లింగాల ఘనపురం:



మండలంలోని కళ్లెం గ్రామంలో 202 మరియు 203 బూతుల అధ్యక్షులు తాటిపాముల మల్లేష్ గౌడ్ మరియు నకిర్త మల్లేష్ సమక్షంలో కళ్లెం గ్రామంలో గడపగడపకు బీజేపీ నాయకులు ప్రచారం నిర్ణయించడం జరిగింది.ప్రతి ఒక్కరిని కలిసి నరేంద్ర మోడీని గెలిపించాలని మూడోసారి నరేంద్ర మోడీని ప్రధాని చేయాలని కోరుతూ ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం జరిగింది.బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని,తద్వారా మోడీ ని ప్రధానిని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదర్పల్లి సతీష్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వెంకటరెడ్డి,లింగాల గణపురం మండల అధ్యక్షుడు ప్రజ్ఞాపురం ఆంజనేయులు, కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నకిర్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాములపర్తి ఆడబిడ్డకు పుస్తే మెట్టెలు అందజేత

### -మర్కుక్ మండల్ బిజెపి ఉపాధ్యక్షుడు తాడూరి మహేష్ గౌడ్



గజ్వేల్,మర్కుక్,ఏప్రిల్,26,మనసాక్షి గొంతుక

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన ఎరుకలి భాగ్యమ్మ కూతురు కవిత వివాహానికి మర్కుక్ మండల బిజెపి ఉపాధ్యక్షుడు తాడూరి మహేష్ గౌడ్ పుస్తే మెట్టెలు అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పాములపర్తి గ్రామానికి, పేదింటి ఆడబిడ్డలకు తనవంతు సాయం చేయడంలో ముందు ఉంటానని,ఆపద సంపదలలో తోడుగా ఉండడం నా బాధ్యతగా తీసుకుంటానని అన్నారు.వారితో పాటుగా బీసీ మోర్చ అధ్యక్షుడు శ్రీనివాస్,బీజేవైఎం స్వామి గౌడ్,మండల ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు రాజంగారి మహేష్,బూత్ అధ్యక్షుడు ఏ.స్వామి,యల్.సురేష్ ఇతర నాయకులు బబ్లూ గౌడ్,రవి,మహేష్,నితిన్,హరికృష్ణ, శ్రీకాంత్,మధు,ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## ప్రతి పేదింటి ఆడపిల్లలకు అన్నల అండగా ఉంటాం.

### సామాజికవేత్త నల్ల నాగుల వెంకట చారి.

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కట్కూరు గ్రామానికి చెందిన మానుకోట మనమ్మ యాదగిరి గార్ల పుత్రిక వివాహానికై 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సామాజిక వేత్త నల్లనాగుల వెంకటాచారి అందించారు అనంతరం కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్ట నరసింహులు.గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొజ్జ అభయ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిల్వర్ బిక్షపతి, పల్లపు మురళి ,పిట్టల శ్రీనివాస్, బండి హనుమంత రెడ్డి, మంగలి చంద్రయ్య ,లింగంపల్లి రాజు, జంగ లక్ష్మయ్య, గొడుగుల సతీష్ ,తమ్ముడి ఆంజనేయులు ,బొజ్జ అభయ్, మరికింది అనిల్ ,నిడిగొండ శ్రీమణి చంద్ర ,ముశిని అఖిల్ ,దుల్మిట సంజయ్ నంద,గాగిలాపురం అజయ్ మరియు ఏనుగులకుంట్ల ప్రశాంత్ పాల్గొన్నారు

## పేదింటి ఆడపిల్లలకు అండగా వాస్విక్ ఫౌండేషన్


మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కట్కూర్ గ్రామానికి చెందిన మానుకోట మణెమ్మ ,కీ శే యాదగిరి గార్ల ప్రధమ పుత్రిక కావ్య వివాహానికి పుస్తె మట్టలు అందించారు తమ కూతురి వివాహానికి పుస్తె మట్టలు సహ అందించిన వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్,మరియు వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి గార్లకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వాసవి ఫౌండేషన్ ముఖ్య సలహాదారుడు నిడిగొండ శ్రీనివాస్,పుట్ట నరసింహులు ,సిల్వర్ బిక్షపతి, పల్లపు మురళి ,పిట్టల శ్రీనివాస్, బండి హనుమంత రెడ్డి, మంగలి చంద్రయ్య ,లింగంపల్లి జంగ లక్ష్మయ్య, గొడుగుల సతీష్ ,తమ్ముడి ఆంజనేయులు ,బొజ్జ అభయ్, మరికింది అనిల్ ,నిడిగొండ శ్రీమణి చంద్ర ,ముశిని అఖిల్ ,దుల్మిట సంజయ్ నంద,గాగిలాపురం అజయ్ , ఏనుగుల అరుణ్ మరియు ఏనుగులకుంట్ల ప్రశాంత్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా..!





## డిసిసి అధ్యక్షులు ఆధ్వర్యంలో పార్టీలోకి భారీగా చేరికలు

మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగాం జిల్లా బచ్చన్నపేట మండలం లో కేసిరెడ్డిపల్లి, బోన కొల్లూరు,గ్రామాల నుండి పలువురు మాజీ వార్డ్ మెంబర్లు ,నాయకులు సుమారు వందమంది డిసిసి జనగామ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని, రానున్న రోజుల్లో ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి , అరవింద్ రెడ్డి, మేకల రాజు, జంగిటి నరేష్, ఈదులకంటి వెంకటరెడ్డి, కేసిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షుడు రమేష్, బోనకొల్లు గ్రామ శాఖ అధ్యక్షుడు స్వామి, మల్లేశం పలువురు నాయకులు పాల్గొన్నారు.

## చెన్నూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

-బీజేపీ లో చేరిన చెన్నూర్ మాజీ మార్కెట్ కమిటీ చెర్మన్ అండ్ కౌన్సిలర్లు నర్వ గ్రామ మాజీ సర్పంచ్ రాజకుమార్



మన సాక్షి గొంతుక ఏప్రిల్ 26(చెన్నూర్)

చెన్నూరు పట్టణానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తుల సమ్మయ్య గారు కౌన్సిలర్లు జాడి సురేఖ తిరుపతి గారు గర్రెపల్లి శాంతా వెంకట నరసయ్య గారు కమ్మల శ్రీనివాస్ గార్లు బీజేపీ లో చేరిన కౌన్సిలర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బీఆర్ఎస్ నాయకులు వెంకటనర్సయ్య, జాడి తిరుపతి, జైపూర్ మండలం నర్వా గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ రాజ్ కుమార్ తో పాటు పలువురు బీజేపీ లో చేరారు... హైదరాబాదులోని బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు... ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ వెంకటేశ్వర్ గౌడ్ చెన్నూర్ అసెంబ్లీ ఇంచార్జి దుర్గం అశోక్ మరియు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు....



వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సందర్భంగా వరంగల్ లో జనరల్ అబ్జర్వర్ బందారి స్వాగత్ రణవీర్ చంద్ ను జనగామ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వానా బాషా షేక్ కలిసి మర్యాదపూర్వకంగా మొక్కను అందజేశారు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

## తీన్మార్ మల్లన్న కలిసిన యువ నాయకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం




వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నిక అయినటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కన్వీనర్ తీన్మార్ మల్లన్న ని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు నల్లగోనివేణు గౌడ్ మరియు మచ్చ సందీప్ కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలియజేయటం జరిగింది. రాబోయే రోజుల్లో జరిగే ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని, తీన్మార్ మల్లన్న గెలుపు కోసం తమవంతు కృషి చేస్తామని తెలియజేశారు.

## జనగామలో జరిగే ప్రచార కార్యక్రమం విజయవంతం చేద్దాం

- కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తరలిరండి
- బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం జరిగే ప్రచార కార్యక్రమం విజయవంతం చేద్దాంకాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తరలిరండి, అని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామలో జరగబోయే ప్రచార కార్యక్రమంలో భాగంగా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరియు భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి , పాల్గొంటున్న సందర్భంగా 27/04/2024 తేదీన ప్రచార కార్యక్రమనికి బచ్చన్నపేట మండలం లోని గ్రామాల నుండి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల , ఉపాధ్యక్షులు ,మండల సీనియర్ నాయకులు , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు, డైరెక్టర్లు, మండల, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షులు, ఎంపీటీసీలు- మాజీ ఎంపీటీసీలు, మండల, గ్రామ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, బూత్ ఎన్రోలర్లు, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు - ఉప సర్పంచ్లు, మాజీవార్డ్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అభిమానులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## కేసీఆర్ తలకాయ మేం తీసేయాలా?

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



హైదరాబాద్, ఏప్రిల్ 26

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధికారంలో ఉండగా 'తల నరుక్కుంటా' అని చెప్పి అనేక హామీలు అమలు చేయలేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణకు మొదటి సీఎంను దళితుడిని చేయకపోతే మెడ నరుక్కుంటా అని కేసీఆర్ పది లక్షలసార్లు అన్నారని, రెండుసార్లు అధికారంలోకి వచ్చినా చేయలేదని పేర్కొన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇవ్వలేదన్నారు. 'నువ్వు తలకాయ తీసేయలేదు కదా.. మమ్మల్ని తియ్యమంటవా? లేకపోతే దళితులు తలకాయ తీయాలా?' అని వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు రైతులపై ప్రేమ ఉన్నట్టు నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. రాజీనామా పత్రం ఒకటిన్నర లైన్ మాత్రమే ఉండాలని, ఒకటిన్నర పేజీ రాసుకొచ్చారని మండిపడ్డారు. తాము అధికారంలోకి రాగానే రుణమాఫీ చేసేందుకు ప్రయత్నించామని, బ్యాంకులకు డబ్బు చెల్లించాల్సి రావడంతో వీలుకాలేదని పేర్కొన్నారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ హామీ నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు.



## వెల్దండ గ్రామంలో బీజేపీ నాయకుల ఇంటింటి ప్రచారం


మన సాక్షి గొంతుక ప్రతినిధి/నర్మెట్ట:

మండలంలోని వెల్దండ గ్రామంలో బీజేపీ బూత్ కమిటీల్లో శుక్రవారం రోజు బీజేపీ నాయకులు గడపగడపకు ప్రచారం చేశారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటిటింటి కి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తూ భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఆయుష్మాన్ భారత్, ఉజ్వల యోజన ,స్వచ్ఛ భారత్,మరుగు దొడ్ల నిర్మాణం,గరీబ్ కళ్యాణ్ యోజన,కిసాన్ సమృద్ధి యోజన, పేదలకు ఉచిత రేషన్ బియ్యం,370 ఆర్టికల్ ,గ్రామీణ అవాస్ యోజన, కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు నరేంద్రమోదీ గత పది సంవత్సరాల్లో పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారు అని ఇంటిటింటికి వివరిస్తూ మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావాలంటే ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీ అభ్యరులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజేవైయం నర్మెట్ట మండల ఉపాధ్యక్షులు బొల్లం అవినాష్,బూత్ అధ్యక్షులు వడ్డేపల్లి కిరణ్, కళ్యాణము రాజు,దామెర నవీన్, బూర్గు చిరంజీవి,టీంకు,ప్రవీణ్,మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలమూరు జిల్లా పర్యటనలో ఎన్.హెచ్.ఆర్.సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య

నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర నేతలు


మన సాక్షి గొంతుక ప్రతినిధి/మహబూబ్ నగర్ (పాలమూరు):





జాతీయ మానవ హక్కుల కమిటీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు గౌని నాగేశ్వర్ రెడ్డి కుమారుడు పృథ్విరాజ్ రెడ్డి- లక్ష్మి ల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం మహబూబ్ నగర్ పట్టణంలోని అప్పనపల్లి వైట్ హౌస్ కన్వెన్షన్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మీదింటి శివవీర్,జోనల్ కన్వీనర్ ఎండి సమీ,రాష్ట్ర ఈసీ సభ్యులు బండి వేణుగోపాల్,న్యాయవాది మాదాసు మొగిలయ్య,మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు బూరం హరీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కాటం ప్రశాంత్ కుమార్,పాలమూరు ఉమ్మడి జిల్లా నాయకులు మైనుద్దీన్, హేమసుందర్,సువర్ణ,పవన్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాటం ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన జోనల్ కన్వీనర్ ఎండి సమి తో కలిసి జిల్లాలో కమిటీల నిర్మాణంపై దిశా నిర్దేశం చేశారు. జోనల్ స్థాయిలో రెండు అవగాహన సదస్సులను నిర్వహిస్తామని తెలిపారు. మండల,గ్రామ కమిటీలను పూర్తి చేయాలని సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన రుస్తాపూర్ గ్రామ బారాస నాయకులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ఆలేరు:

ఆలేరు నియోజకవర్గంలోని తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ కి చెందిన వొంకరి ప్రసాద్,కుందారం వెంకటేష్,బెజన బోయిన ఆంజనేయులు,జిన్న జహంగీర్,వంగరి చందు,బిచల్ల ఉదయ్ కుమార్ తదితరులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి ఆలేరు శాసన సభ్యులు,ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ లో అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని నమ్మి పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలన్న సారథ్యంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి,రుస్తాపూర్ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్,చిన్నలక్ష్మా పూర్ ఎంపీటీసీ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి,తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు చైతన్య మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మారగోని శ్రీరాంమూర్తి గ్రామశాఖ అధ్యక్షులు గజ్జి వెంకటేష్,కొండాపురం నర్సింహా,నీలం సునీల్,జిన్నా రాములు,కుందారం నవీన్,యూత్ అధ్యక్షులు పల్లెపాటి మహేందర్,బూరుగు మాతయ్య,లక్ష్మన్,జిన్నా రాజు,గుడ్ల ప్రశంత్,అఖిల్ కుమార్,ఆంజనేయులు,కుశంకుల కుమార్,మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం..

## గులాబీ శ్రేణులకు కేటీఆర్ కీలక పిలుపు



భారత రాష్ట్ర సమితిగా అవతరించిన "తెలంగాణ రాష్ట్ర సమితి" 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. రేపు (ఏప్రిల్ 27న) అన్ని జిల్లాల పార్టీ కార్యాలయాల్లో పార్టీ జెండాను ఎగురవేయాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో అందరూ బిజీగా ఉన్నందున ఎలాంటి సందడి చేయవద్దని సూచించారు. జిల్లా పార్టీ కార్యవర్గంతో పాటు పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు జెండా వందన కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. పార్టీ నాయకులందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం 2001 ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భవించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి బంగారు తెలంగాణ నిర్మాణానికి కృషి చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి% బీఆర్ఎస్ గా పరిణితి చెంది రైతులు, కూలీలు, సాగుదారుల కోసం, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం పోరాడుతూనే ఉంటుందని అన్నారు. రేపు ఉదయం 9 గంటలకు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జెండాను ఆవిష్కరించనున్నారు.

# ఓట్ల పండుగ!

- ఒక ఊళ్లో అభ్యర్థి..
- మరో పల్లెలో కుటుంబ సభ్యులు
- వెనుక పైసా బ్యాచ్ మామూలే
- మధ్యాహ్నం భోజనం..
- రాత్రికి మందుతో ప్రసాదం
- సొంతంగా బ్రాందీ తయారీ
- సోషల్ మీడియాలో హల్ చల్
- పోలీసుల కట్టడికి గండి

## ఊరూరా జన జాతర




**విజయవాడ** ఏపీలో అనధికార ఎన్నికల పండుగ ముగిసి.. కొత్త జాతర ప్రారంభమైంది. నామినేషన్ల పర్వం ముగిసింది. ఇక నామినేషన్ల ఉప సంహరణ, లేదా డమ్మీ అవతారాలకు కబుర్లు, మంతనాలు ప్రారంభమయ్యాయి. పోలింగ్ ఏజెంట్ల నుంచి.. కౌంటింగ్ ఏజెంట్ల వరకూ.. వాహనాల పాస్లు కోసం డమ్మీలే డిమాండు పెరిగింది. ఎలాగూ ఓటుకు నోటు పంచాల్సిందే. ఇక అదనపు ఖర్చులే పెరుగుతాయి. ఒక్కొక్క అభ్యర్థి గల్ల పెట్టె గుల్ల గుల్ల అవుతోంది. గడచిన నెలరోజులూ ఊరూర తిరుగుతూ.. ఇంటింటికీ, గడప ఎదుట జనాన్ని మొక్కటానికే రోజు లక్ష ఖర్చు తప్పలేదు. ఇక వాహనాలకు ఆయిల్, జెండా వీరులకు క్వార్టర్, బిర్యానీ ఖర్చులు యథాతథం. నామినేషన్ రోజు కనీసం ఐదువేలు... భారీగా 10 వేల మందితో ర్యాలీ జరిపారు. ఇక్కడ అధికారపార్టీ, కూటమి అభ్యర్థి ఒకరి కొకరు పోటా పోటీగా జప సమీకరణ చేస్తే.. నాడిక్కడ.. నేడిక్కడ ..రేపు ఎక్కడో? అర్థం కాని రీతిలో జనం కదిలారు. రెండు వందల బ్యాచ్గా అవతరించారు. ఇక బైకులకు ఆయిల్ ఖర్చు మామూలే. ఇదే తరుణంలో విపరీతంగా టోకెన్లు రావటంతో పెట్రోలు బంకుల్లో ఆయిల్ లేదూ.. అని బోర్డులు వెలిశాయి. ఇక గొడవ మామూలే.

### కీలక నేతలపై 236 సై.. సై ..

ఏపీలో 25 లోక్‌సభ స్థానాలకు 965 మంది, 175 అసెంబ్లీ స్థానాలకు 5,460 మంది నామినేషన్లు దాఖలు చేశారు. శుక్రవారం స్క్రూటినీతో ఎంతమందికి అర్హత ఉందో తేలుతుంది. ఈ నెల 29 వరకు నామినేషన్ల ఉప సంహరణ కొనసాగుతుంది. ఇక కీలక నేతలపై మేము సైతం అంటూ నామినేషన్లకు బారులు తీరారు. సీఎం జగన్ సహా ఏడుగురు అగ్రనేతలపై 236 మంది పోటీకి నామినేషన్లు వేశారు.వీరిలో ఎంత మంది కొనసాగుతారో మరో మూడు రోజుల తరువాత తేలుతుంది. ఏ నియోజకవర్గంలో బ్యాలెట్ సైజు ఎంత ఉంటుందో తెలుస్తుంది.. పులివెందులలో 37 మంది సీఎం జగన్పై పోటీకి సై అన్నారు. ఇక కుప్పంలో చంద్రబాబుపై 32 మంది, పిఠాపురంలో పవన్ కళ్యాణ్ 19 మంది , మంగళగిరిలో నారా లోకేష్ పై అత్యధికంగా 65 మంది, నందమూరి బాలకృష్ణ పోటీ చేసే హిందూపురంలో 19 మంది , రాజమండ్రి ఎంపీ స్థానంలో బీజేపీ చీఫ్ పురేందేశ్వరిపై 22, వైఎస్ ఆర్ తనయ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలపై 42 మంది పోటీలోకి దిగారు.

### ఇక అసలు జాతర ఆరంభం

మే 11వ తేదీ వరకూ ఏపీలో ఎన్నికల జాతరే జాతర. గెలుపే ప్రధానం. గెలవలేదో.. రాజకీయ భవిష్యత్తుకు గండి తప్పదు. అందుకే ఆరు నూరైనా... నూరు ఆరైనా.. గెలవటమే లక్ష్యంగా అభ్యర్థులు తమ ప్రణాళికలను రచించారు. ఒకవైపు సోషల్ మీడియా హంగు ఆర్భాటం.. మరో వైపు మైకుల గోల.. అన్నిటి కంటే అభ్యర్థి వెంట జనం జనం. ఇప్పటికే పల్లెల్లో పార్టీల వారీగా కుటుంబాలు విడిపోయాయి. ఆ కుటుంబాలను విధిగా ఆదుకోవాలి. ఎండా కాలం . కూలి పనులు ఎలాగూ లేవు. అందుకే ఈ సారి ఎన్నికల కూలీ కూడా తగ్గింది. ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకూ.. సాయంత్రం ఆరు గంటల నుంచి 10 గంటల వరకూ ఇంటింటికీ ఎన్నికల ప్రచారం జరగాల్సిందే. మధ్యాహ్నం భోజనం.. సాయంత్రం మందుబాబులకు క్వార్టర్ మందు ఇవ్వాల్సిందే.



### ఇక్కడే ట్విస్ట్ ...

మద్యం విక్రయాలకు పోలీసుల శాఖ రంగంలోకి దిగింది. ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరోకు అసలు పని అప్పగించింది. వైన్ షాప్ ల్లో కేవలం ఒక క్వార్టర్ మాత్రమే విక్రయించేలా చర్యలు తీసుకుంది. కానీ అన్ని పార్టీల అభ్యర్థుల వెంట తిరిగే వందలాది మందికి మద్యం సరఫరా ఎలా జరుగుతోందో? ఎవ్వరికీ అర్థం కావటం లేదు. కార్యకర్తల ఇళ్లల్లో మద్యం నిల్వలు ఎక్కడివో సమాచారం తెలియని స్థితి. కొన్ని గ్రామాల్లో రీఫిల్లింగ్ జరుగుతోంది. ఇదెలా సాధ్యమో ? సోషల్ మీడియాలో వీడియోలు హల్ చల్ చేస్తున్నాయి.

### సొంతగా బ్రాందీ తయారీ ..

దయ చేసి ఎన్నికల్లో ఇచ్చే మద్యం తాగొద్దు.. నాయకులు తమ స్వలాభం కోసం ఇలా సొంతగా మద్యం తయారీ చేస్తున్నారు... ఈ మద్యంతో ఎన్నో ఆరోగ్య నష్టాలు ఉంటాయి. మద్యం తాగొద్దూ మీ ఆరోగ్యానికి కాపాడుకోండి, మీ రాష్ట్రాన్ని కాపాడుకోండి. వాళ్ళ అవసరాల కోసం తప్పుదారి, తప్పుడు ఆలోచనలు పట్టించటానికే ఇలాంటి మద్యాన్ని సరఫరా చేస్తున్నారు బహుపరాక్ అని సోషల్ మీడియా గగ్గోలు పెడుతోంది.







# చాన్స్ ఇస్తే.. ఏం చేశావ్ జగన్

- చెప్పుకోవడానికి రాజధాని లేదు
- నమ్మి ఓటేస్తే నట్టేటా ముంచావ్
- ఏపీకి ప్రత్యేక హోదా ఏది?
- రైతులకు తీరని అన్యాయం
- ధరల స్థిరీకరణ నిధి ఎక్కడ
- జాబ్ క్యాలెండర్ ఏది ?
- ఓటుతో జగన్ కు బుద్ది చెప్పండి
- తిరువూరులో షర్మిల విమర్శలు



జగన్ ను నమ్మి ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే నట్టేట ముంచాడని, ఇప్పుడు రాష్ట్ర ప్రజలు చింతిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకొస్తానని చెప్పిన జగన్.. అయిదేళ్లు గడిచినా ఆ ఊసే ఎత్తడంలేదని, ఇచ్చిన హామీని ఎలా మరిచిపోయారని ప్రశ్నించారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో శనివారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో షర్మిల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ సీఎంపై ఆమె విమర్శల వర్షం కురిపించారు.. రాష్ట్ర ప్రజల గురించి, ప్రజల బిడ్డల భవిష్యత్ గురించి జగన్ ఆలోచించడంలేదన్నారు. సీఎం అయ్యాక ప్రత్యేక హోదా విషయాన్ని పూర్తిగా మరిచిపోయారని ఎద్దేవా చేశారు.

### రాజధాని ఏది?

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఎంత ముఖ్యమో? సీఎంకు తెలియదా.. తెలిసీ ఎలా మరిచిపోయారని ఆమె ప్రశ్నించారు. పరిపాలనా సౌలభ్యం కోసం, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం మూడు రాజధానులు ఏర్పాటు చేస్తామని వైసీపీ చీఫ్, ముఖ్యమంత్రి హోదాలో హామీ ఇచ్చారని షర్మిల గుర్తు చేశారు. ఐదేళ్లు గడిచినా ఒక్క రాజధానిని కూడా ఏర్పాటు చేయలేదని, రాష్ట్ర రాజధాని ఏదంటే జవాబివ్వలేని పరిస్థితికి తీసుకొచ్చారని మండిపడ్డారు. జగన్ పాలనలో రైతులంతా అప్పులపాలయ్యారని షర్మిల ఆరోపించారు.

### రైతులకు ఇచ్చిన హామీ ఎక్కడ?

ధరల స్థిరీకరణ కోసం రూ.3 వేల కోట్లతో నిధి ఏర్పాటు చేస్తానని జగన్ హామీ ఇచ్చారని, ఆ హామీ ఎక్కడ అమలు చేశారని ప్రశ్నించారు. కనీసం ఒక్క ఏడాదైనా రైతుల కోసం రూ. 3 వేల కోట్లు పక్కన పెట్టారా? పంట నష్టపోయిన రైతులను ఆదుకున్నారా? సంక్రాంతికి జాబ్ క్యాలెండర్ ఎక్కడ? అని షర్మిల ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను మరచి, రాష్ట్ర భవిష్యత్తు గురించి ఆలోచించని జగన్‌కు మీ చేతిలో ఉన్న ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో సరైన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలన్నారు.

### ఇక తెరమీదకు కాంగ్రెస్ తారాగణం

ఏపీలో ఎన్నికల ప్రచారం చేసే కాంగ్రెస్ నేతలను పార్టీ ఖరారు చేసింది. కాంగ్రెస్ నుంచి ఇప్పటి వరకు షర్మిల ప్రధాన ప్రచారం కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్, ఖర్గే, ప్రియాంక తో సహా 40 మందిని ప్రకటించారు. వీరిలో తెలంగాణ రాష్ట్రం నుంచి 11 మంది ఉన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు ఉన్నారు. వీరితోపాటు మాజీ క్రికెటర్, కాంగ్రెస్ నేత అజారుద్దీన్, మరో కాంగ్రెస్ నేత ఫిరోజ్ ఖాన్ కూడా స్టార్ క్యాంపెయినర్లుగా చోటు లభించింది.


### రేవంత్ రాకతో.. వైసీపీకి చుక్కలే.. కూటమికీ దడే

కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం బీజేపీ. ఏపీలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఉన్నాయి. గతంలో విశాఖలో పార్టీ సభకు హాజరైన రేవంత్ అటు జగన్...ఇటు చంద్రబాబును టార్గెట్ చేసారు. షర్మిల సైతం ఇద్దరు నేతలు మోదీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పుడు హోరా హోరీగా మారుతున్న ప్రచారంలో రేవంత్, పార్టీ నేతలు ఏపీలోకి ఎంట్రీ ఇస్తే ఎన్నికల రాజకీయం మరింత ఉత్కంఠగా మారే అవకాశం కనిపిస్తోంది.

## మంత్రి కొండా సురేఖకు ఈసీ వార్నింగ్..



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను కేంద్ర ఎన్నికల కమిషన్ తీవ్రంగా తప్పుపట్టింది. కొండా సురేఖ ఎన్నికల నియామవళిని ఉల్లంఘించారని ఈసీ పేర్కొంది. ఎన్నికల కోడ్ ముగిసే వరకు జాగ్రత్తగా మాట్లాడాలని కొండా సురేఖను హెచ్చరించింది. ఇతర పార్టీలను, నేతలు విమర్శించేటప్పుడు కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్‌గా, మంత్రిగా మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈసీ స్పష్టం చేసింది.
ఈనెల 1న వరంగల్‌లో మీడియా సమావేశంలో కొండా సురేఖ మాట్లాడుతూ.. అధికారం లేకనే కేసీఆర్, కేటీఆర్ కొత్త డ్రామాలకు తెర తీశారని పేర్కొన్నారు. కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్‌లతో ఎంతోమంది హీరోయిన్లను బ్లాక్ మెయిల్ చేశాడని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. ఎంతో మంది అధికారులను బలిచేసి వారు ఉద్యోగాలు కోల్పోయి జైలుకు వెళ్లేలా చేశారని అన్నారు. ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయని అందువల్లే కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చాడే తప్పా, రాష్ట్రం సర్వనాశనం అయిపోతున్న ఏనాడు బయటకు రాలేదని ఆమె విమర్శించారు. మంత్రి కొండా సురేఖ కేటీఆర్, బీఆర్ఎస్‌పై చేసిన ఆరోపణలపై ఆ పార్టీ నేతలు కర్నె ప్రభాకర్, దాసోజు శ్రవణ్ ఇసి ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన ఎన్నికల కమిషన్%ళా% మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను పరిశీలించిన ఆమెకు హెచ్చరికలు జారీ చేసింది. ఇలాంటి నిరాధార ఆరోపణలు ప్రతిపక్ష పార్టీ, నేత ప్రతిష్టకు భంగం కలిగించేలా, ఎన్నికల ప్రక్రియకు అంతరాయంగా ఉన్నాయని ఈసీ వెల్లడించింది. ఇది ఎన్నికల కోడ్ ఉల్లంఘనేనని, ఇక ముందు జాగ్రత్తగా ఉండాలని మంత్రిని ఇసి హెచ్చరించింది.








# రెండో దశ పోలింగ్ ప్రశాంతం

## పక్కా ఏర్పాట్లు చేసిన ఈసీ

- 13 రాష్ట్రాలు.. 88 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు
- ఉదయం నుంచే కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు
- ఓటు హక్కు వినియోగించుకున్న క్రికెటర్లు రాహుల్ ద్రవిడ్, అనిల్ కుంబ్లే
- ఓటు వేసిన కేసీ వేణుగోపాల్, ప్రకాష్ రాజ్, నిర్మలా సీతారామన్, నారాయణమూర్తి దంపతులు

లోక్‌సభ ఎన్నికల్లో రెండో దశ పోలింగ్ శుక్రవారం ఉదయం ప్రారంభమైంది.. సాయంత్రం ఆరు గంటల వరకు కొనసాగనుంది.. ఓటింగ్ కోసం ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు.. వేసవి కావడంతో తొలి రెండు గంటల్లోనే ఓటు హక్కు వినియోగించుకునేందుకు జనాలు తరలివచ్చారు. ఈ విడతలో 13 రాష్ట్రాల్లోని మొత్తం 88 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. పశ్చిమ బెంగాలలో చెదురుమదురు ఘటనలు మినహా అంతటా పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది.

### • 15.88 కోట్ల మంది ఓటర్లు..

రెండో దశ పోలింగ్‌లో 1,206 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మొత్తం 15.88 కోట్ల మంది ఓటర్లు మ ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. వీరిలో 8.08 కోట్ల మంది పురుషులు, 7.8 కోట్ల మహిళలు ఉన్నారు. వీరికోసం 1.67 లక్షల పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది.

### • ఏ ఏ రాష్ట్రాల్లో అంటే ..

కేరళలోని 20 లోక్‌సభ స్థానాలు, కర్నాటక 14, రాజస్థాన్ 13, మహారాష్ట్ర 8, ఉత్తర్రప్రదేశ్ 8, మధ్యప్రదేశ్ 6, అసోం, బిహార్‌లలోని చెరో ఐదు స్థానాలు, ఛత్తీస్‌గఢ్, బంగాల్‌లలోని చెరో 3 స్థానాలు, మణిపుర్ , త్రిపుర, జమ్మూకశ్మీర్‌లోని చెరో స్థానానికి పోలింగ్ కొనసాగుతున్నది..

### • బరిలో రాహుల్, హేమమాలిని, శశి థరూర్

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానం నుంచే పోటీ చేస్తున్నారు . ప్రముఖ నటి, బీజేపీ నేత హేమమాలిని ఉత్తర్‌ప్రదేశ్‌లోని మథుర నియోజకవర్గం నుంచి , రామాయణం సీరియల్‌లో రాముడి పాత్రలో నటించిన ప్రఖ్యాత టీవీ నటుడు అరుణ్ గోవిల్ మీరఠ్ లోక్‌సభ స్థానం నుంచి పోటీలో ఉన్నారు.

### • ఇతర కీలక అభ్యర్థులు

రెండో విడత ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఇతర కీలక నేతల జాబితాలో కాంగ్రెస్ కీలక నేత శశి థరూర్ (తిరువనంతపురం), రాజీవ్ చంద్రశేఖర్ (తిరువనంతపురం), ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేశ్ బఘేల్ (రాజ్‌నంద్‌గావ్), డీకే సురేష్ (బెంగళూరు గ్రామీణం), కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ (జోధ్‌పుర్), లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా (కోటా), వంచిత్ బహుజన్ అఘాడీ చీఫ్ ప్రకాశ్ అంబేడ్కర్ (అకోలా), బీజేపీ బంగాల్ అధ్యక్షుడు సుకాంత మజుందార్ (బాలూర్‌ఘాట్), అనిల్ ఆంటోనీ (పతనంతిట్ట), తేజస్వి సూర్య(బెంగళూరు దక్షిణం), హెచ్‌డీ కుమార్ స్వామి(మాండ్యా), వైభవ్ గెహ్లాత్(జలోర్), శోభ కరంద్లాజే (బెంగళూరు ఉత్తరం) తదితరులున్నారు.

### • ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

అలప్పుళ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న కేసీ వేణుగోపాల్ ఓటేశారు. మాజీ క్రికెటర్లు రాహుల్ ద్రవిడ్, అనిల్ కుంబ్లే బెంగళూరులో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ బెంగళూరులోని పోలింగ్ బూత్ వద్ద క్యూలో నిల్చొని ఓటు వేశారు. ప్రజలంతా ఎన్నికల ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ దంపతులు కొచ్చిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. తిరువనంతపురం కాంగ్రెస్ అభ్యర్థి శశిథరూర్ లైన్‌లో నిల్చొని ఓటేశారు. మీరు నమ్మిన వ్యక్తిని ఎంచుకోవడం ముఖ్యమని, అందుకోసం ప్రతి ఒక్కరు పోలింగ్‌లో పాల్గొనాలని ఓటేసిన అనంతరం ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ అన్నారు. బీజేపీ బెంగళూరు సౌత్ అభ్యర్థి తేజస్వీ సూర్య, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, ఆయన సతీమణి సుధా మూర్తి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇంట్లో కూర్చొని మాట్లాడుకోవద్దని, బయటకు వెళ్లి ఓటు వేయాలని కోరారు.

### • ఓటేసిన ప్రముఖులు

కేంద్రమంత్రి,బెంగళూరు నార్త్ అభ్యర్థి శోభా కరంద్లాజె, విదేశాంగ శాఖ మాజీ కార్యదర్శి హర్ష వర్ధన్ శింగ్లా, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ కుటుంబం, పశ్చిమ్ బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద్ బోస్, కేంద్రమంత్రి, జోధ్‌పుర్ అభ్యర్థి గజేంద్ర సింగ్ షెకావత్, భాజపా తిస్సూర్, పథనంథిట్ట అభ్యర్థులు సురేశ్ గోపి, అనిల్ ఆంటోనీ ఓటు వేశారు. 'చిరుత' బ్యూటీ నేహా శర్మ బిహార్‌లో, మలయాళీ నటుడు టొవినో థామస్ కేరళలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

### • బెంగాల్‌లో బీజేపీ, తృణమూల్ పార్టీల మధ్య ఘర్షణలు

లోక్‌సభ ఎన్నికలు 2వ దశ ఓటింగ్ సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లోని బలూర్‌ఘాట్, రాయ్‌గంజ్‌లలో రెండు గ్రూపుల మధ్య ఘర్షణ జరిగింది. మహిళలు ఓటు వేయకుండా కేంద్ర బలగాలు అడ్డుకుంటున్నాయని తృణమూల్ కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. దీంతో బెంగాల్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత్ మజుందార్ కి టీఎంసీ కార్యకర్తల మధ్య తోపులాట జరగడంతో పరస్పరం దాడులకు దిగారు. దీంతో టీఎంసీ బీజేపీ కార్యకర్తలు దాడులు చేసుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఇక, తృణమూల్ కాంగ్రెస్ నేతలు పోలింగ్ బూత్ ఎదుట బైఠాయించిన ఆందోళన కొనసాగించారు. ఇక, దాడిపై పోలీసులు అలర్ట్ కావడంతో పాటు ఇరు వర్గాలను చెదరగొట్టారు.



# భయం వద్దు

- ముస్లింలకు అండగా ఉంటా
- మోదీ వస్తున్నారు.. పశ్చిమకు మహర్ధశ తెస్తా
- వన్ టౌన్ ప్రచారంలో సుజనా చౌదరి

ఓటమి భయంతోనే ముస్లింలను కొన్ని పార్టీలు బీజేపీకి వ్యతిరేకంగా రెచ్చగొడుతున్నాయని పశ్చిమ ఎన్డీఏ అభ్యర్థి సుజనా చౌదరి దుయ్యబట్టారు. 55వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు షేక్ జాహెద్, వడ్డాది రమణ తో కలిసి కంసాలిపేట, తమ్మిన పోతరాజు వీధి, ఎర్రకట్టా, ధనేకుల సుబ్బారావు ర్యాంపు తదితర ప్రాంతాలలో శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సుజనాకు పలువురు మహిళలు స్థానిక సమస్యలను వివరించారు. ముస్లిం రిజర్వేషన్లపై జరుగుతున్న ప్రచారంపై సుజనా స్పష్టత ఇచ్చారు. ఓటమి భయంతోనే ముస్లింలను బీజేపీకి వ్యతిరేకంగా కొన్ని పార్టీలు రెచ్చగొడుతున్నాయన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ముస్లింలకు అండగా ఉండే బాధ్యత తనదని స్పష్టం చేశారు. తాను గత నాయకుల్లా మాటలు చెప్పే వ్యక్తిని కానని, డబుల్ ఇంజిన్ సర్కార్ తో అభివృద్ధి ఎంత చేస్తామో మీరే చూస్తారంటూ ధీమాగా చెప్పారు. కేంద్ర, రాష్ట్ర స్థాయిలో పని చేసిన తన అనుభవాన్ని నియోజకవర్గం ప్రజల కోసం ఉపయోగిస్తానన్నారు. మే 3 న ప్రధాని మోదీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి వస్తున్నారని చెప్పారు. త్వరలోనే ఈ నియోజకవర్గానికి మహర్దశ పట్టబోతోందని జోస్యంచెప్పారు. ప్రత్యర్థి పార్టీలు తనపై నిందలు వేయడం సహజమని, దిగజారి మాట్లాడేవారి గురించి తాను స్పందించబోనని సుజనా తేల్చి చెప్పారు. చంద్రబాబును బ్లాక్ మెయిల్ చేసిన వ్యక్తి ప్రజలకు ఏం చేశారో చెప్పాలని పరోక్షంగా కేశినేని నానిపై సెటైర్ వేశారు. పశ్చిమ నియోజకవర్గంలో ఎక్కువ మంది పేదలుగా మిగిలిపోయారని అన్నారు. డ్రైనేజీ, విద్యుత్ వ్యవస్థలు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. కూటమిని భారీ మెజారిటీతో గెలిపించి సేవ చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. సుజనా కు మద్దతుగా ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ , టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి ఎం ఎస్ బేగ్, జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు, బాడిత శంకర్ , కన్నా రజిని పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను పని ఖతమే!

- ఇటలీ బీజాలున్న కాంగ్రెస్‌ను తరిమేద్దాం
- బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ ఫైర్




**కరీంనగర్ :** కాంగ్రెస్ పార్టీవి ఇటలీ బీజాలు అని కరీంనగర్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా మానకొండూరులో బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత సమ్మేళనంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని ఏ ఏ హ్యూమ్ అనే బ్రిటిష్ వ్యక్తి స్థాపించారన్నారు. ఐఎన్సీ అంటే ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాదని ఇటలీ నేషనల్ కాంగ్రెస్ అన్నారు. స్వాతంత్ర్యాన్ని తెచ్చి పెట్టిన మహనీయుడు మహాత్మా గాంధీ లోని గాంధీ పేరును తగిలించుకొని ప్రస్తుతం కాంగ్రెస్ పెద్దలు ఆయన ఆత్మను క్షోభకు గురి చేస్తున్నాయన్నారు. హిందూ ధర్మం కోసం పోరాడే భారతీయ జనతా పార్టీని బ్రిటిష్ పార్టీ అని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం సిగ్గుచేటు అన్నారు. అసలైన దేశభక్తుడు అటల్ బిహారీ వాజ్‌పేయి బీజేపీని ప్రారంభించారని, అలాంటి చరిత్ర ఉన్న పార్టీ తమది అన్నారు.

### పేదల సంక్షేమానికి పెద్దపీట

పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు. చాయ్ వాలా ప్రధాని అయ్యాడు కాబట్టే పేదల కష్టాలు తెలిసి వారి సంక్షేమానికి పెద్ద పీట వేశాడన్నారు. మే 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ ఎన్నిక అవుతారన్నారు.

### కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో తెలియదు

కాంగ్రెస్ అభ్యర్థి వేలిచాలా రాజేందర్రావు నియోజకవర్గ ప్రజలకు తెలియదని, వందల కోట్లు తీసుకువచ్చి ఎన్నికల్లో నిరుపేద బిడ్డనైనా తనను ఓడించేందుకు కుట్ర పన్నుతున్నారని చెప్పారు. కరీంనగర్ ఎంపీగా వినోద్ కుమార్ ఈ ప్రాంతానికి చేసింది ఏమీ లేదన్నారు. కల్లబొల్లి కబుర్లు చెప్పేందుకు కేసీఆర్ బస్సు యాత్ర ప్రారంభించారని మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. జూన్ 4న కేసీఆర్ ను బొంద పెట్టుడే అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని తెలంగాణ నుంచి తరిమికొట్టేలా తీర్పును ఇవ్వాలన్నారు. వందల కోట్లు ఉన్న వ్యక్తులకు వందల కేసులు ఉన్న నిరుపేదకు పోటీ జరుగుతుందని, ప్రజలు నిరుపేద బిడ్డనైన తనకు ఓటు వేసి గెలిపిస్తే అందుబాటులో ఉండే సేవ చేస్తానన్నారు.



# నాకు ప్రాణహాని ఉంది

- విశాఖలో కుట్ర జరుగుతోంది
- పోలీస్ కమిషనర్‌కు మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ ఫిర్యాదు

తనకు ప్రాణహాని ఉందని విశాఖ పోలీస్ కమిషనర్ కు మాజీ జేడి, జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వీవీ. లక్ష్మీనారాయణ ఫిర్యాదు చేశారు. తనను అంతమొందించేందుకు విశాఖపట్నంలో కుట్ర జరుగుతోందని విశాఖపట్నం పోలీసు కమిషనర్‌కు లక్ష్మీనారాయణ శుక్రవారం ఫిర్యాదు చేశారు.

## బుగ్గన నామినేషన్ పై
# అభ్యంతరం

- టీడీపీ ఆస్తుల వివరాలు పూర్తిగా సమర్పించలేదని టీడీపీ నేతల ఆరోపణ

ఏపీ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి నంద్యాల జిల్లా డోన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా సోమవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు. నిన్నటితో నామినేషన్ల దాఖలుకు గడువు పూర్తి కాగా, నేడు రాష్ట్రవ్యాప్తంగా నామినేషన్ల పరిశీలన చేపట్టారు. అయితే, బుగ్గన నామినేషన్ పై టీడీపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. నామినేషన్ లో బుగ్గన ఆస్తి వివరాలు పూర్తిగా చూపించలేదని వారు ఆరోపించారు. ఈ విషయాన్ని ఆర్వో దృష్టికి తీసుకెళ్లారు. టీడీపీ నేతల ఫిర్యాదు నేపథ్యంలో, డోన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి బుగ్గన నామినేషన్ ను పెండింగ్ లో ఉంచారు. సాయంత్రంలోగా పూర్తి ఆస్తుల వివరాలు సమర్పించాలని బుగ్గన న్యాయవాదిని ఆర్వో కోరారు.

# పారితోషికంలో తగ్గేదేలే..!

'పుష్ప' సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా అవతరించారు అగ్ర హీరో అల్లు అర్జున్. పుష్పరాజ్ పాత్ర దేశవ్యాప్తంగా మాస్, యూత్ ప్రేక్షకులకు బాగా చేరువైంది. దీంతో 'పుష్ప-2' చిత్రంపై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. కొద్ది రోజుల క్రితం విడుదల చేసిన టీజర్ సోషల్‌మీడియా వీక్షణల్లో రికార్డు బ్రేక్ చేసింది. ఈ సినిమాపై నెలకొన్న హైప్ దృష్ట్యా థియేట్రికల్, ఓటీటీ బిజినెస్‌లు భారీ డీల్‌తో క్లోజ్ అయ్యాయని అంటున్నారు.



275కోట్లకు డిజిటల్ హక్కులు అమ్ముడుపోయాయని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్ రెమ్యునరేషన్ గురించి కూడా ఓ ఆసక్తికరమైన వార్త బాలీవుడ్ సర్కిల్స్‌లో వినిపిస్తున్నది.

'పుష్ప-2' చిత్రానికి అల్లు అర్జున్ దాదాపు 150కోట్ల పారితోషికాన్ని తీసుకోబోతున్నారని ప్రచారం జరుగుతున్నది. ఒకవేళ అదే గనుక నిజమైతే దేశీయ సినిమాలో అత్యధిక పారితోషికం అందుకున్న అతికొద్ది మంది హీరోల్లో ఒకరిగా అల్లు అర్జున్ రికార్డు సృష్టించడం ఖాయమని ఆయన అభిమానులు భావిస్తున్నారు. 'పుష్ప-2' చిత్రం స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఆగస్ట్ 15 ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది.



# న్యూ డిజైన్

బాలీవుడ్ హాట్ బ్యూటీ భూమీపడ్నేకర్ గ్లామర్ ఎలివేషన్ల గురించి చెప్పాల్సిన పనిలేదు. ఆన్ స్క్రీన్ అయినా..ఆఫ్ ది స్క్రీన్ అయినా భూమీ మార్క్ పడాల్సిందే. అందులోనూ ఫ్యాషన్ ఎంపికల్లో తనకంటూ ఓ బ్రాండ్ ఐడెంటిటీ ఉందని ఎప్పటికప్పుడు ప్రూవ్ చేస్తూనే ఉంటుంది. డిజైనర్ క్రియేటివిటీని మించి ఎలివేట్ చేయడం భూమీ ప్రత్యేకత. చిట్టి పొట్టి దుస్తులతో పాటు డిజైనర్ దుస్తుల్లో తనదైన మార్క్ అప్పిరియన్స్ తో దూసుకోవడం అన్నది భూమీకే చెల్లింది. తాజాగా అమ్మడు మరోసారి స్టైలింగ్ లో సత్తా చాటింది. జీక్యూ టీచర్స్ ఈవెంట్ కోసం అమ్మడు ముస్తాబైన విధానం నెటి జనుల్ని ఆకర్షిస్తుంది. ఇదిగో ఇక్కడిలా తెలుపు రంగు న్యూ డిజైన్ లో సంథింగ్ స్పెషల్ గా ఆకట్టుకుంటుంది. టాప్ టూ బాటమ్ వైట్ డిజైన్ ఫ్లోరల్ దుస్తుల్లో అమ్మడు ఎంతో మనోహరంగా కనిపిస్తుంది. క్లీవేజ్ షో లో న్యూట్రెండ్ ని ఈ డిజైన్స్ లో భూమిపడ్నేకర్ పరిచయం చేసిందనొచ్చు. నెక్ నుంచి హిప్ వరకూ ఫ్రంట్ నుంచి తనలో బ్యూటీని హైలైట్ చేసింది. ఈ డిజైన్ కోసమే శరీరంలో మార్పులు తీసుకొచ్చిందా? అన్నంత పర్ఫెక్ట్ గా ఆ డ్రెస్ ఫిట్ అయింది.

Tamannaah Bhatia



తమన్నాకు..
# బెట్టింగ్ యాప్ ఉచ్చు


మహదేవ్ బెట్టింగ్ యాప్ కేసులో నటి తమన్నాకి మహారాష్ట్ర సెల్ సమన్లు జారీ చేసింది. మహదేవ్ అనుబంధ యాప్ అయిన పెయిర్ ప్లే యాప్ ని ప్రమోట్ చేసినందుకు గాను కోర్టు ఆమెకి సమన్నలు జారీ చేసింది. గత ఏడాది జరిగిన ఐపీఎల్ లో అక్రమంగా పెయిర్ ప్లే యాప్ ద్వారా ప్రసారం చేసారని ..ఆ కారణంగా వయోకామ్ సంస్థకు కోట్ల రూపాయలు నష్టం వచ్చినట్లు కేసు ఫైల్ అయింది. ఈనెల 29న తమన్నా విచారణకు హాజరు కావాలని కోర్టు ఆదేశించింది ఇదే కేసులో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ కి కూడా నోటీసులు అందాయి. ఏప్రిల్ 23 విచారణకు రావాలని ఆదేశించినా ఆయన హాజరు కాలేదు. విదేశాల్లో ఉన్న కారణంగా హాజరు కాలేనని తన స్టేట్ మెంట్ ని రికార్డు చేయడానికి మరో తేదీ ఇవ్వాలని కోర్టును కోరారు. మరి తమన్నా ఈ కేసులో హాజరవుతుందా?లేదా? అన్నది చూడాలి.

# శారీలో సొగసరి

బాలీవుడ్ బ్యూటీ ప్రగ్యాజైశ్వాల్ కు చేతిలో సినిమాలు లేకపోయినా! అదే క్రేజ్ మెయింటెన్ చేస్తోంది అంటే నెటిజనల్లో ఆ బ్యూటీకి ఉన్న ఫాలోయింగే కారణం. ఎప్పటికప్పుడు న్యూ డిజైన్స్ లో యువతని ఆకర్షించడం ప్రగ్యా ప్రత్యేకత. కాంపిటీషన్ ఎంత ఉన్నా! ఫ్యాషన్ వరల్డ్ తనదైన మార్క్ తప్పనిసరి ఎప్పుడూ ప్రూవ్ చేస్తూనే ఉంటుంది. న్యూడిజైన్స్ లో ట్రెండ్ ని సెట్ చేయాలని ప్రతీసారి ప్రయత్నిస్తుంటుంది. తాజాగా అమ్మడు మరోసారి చీరందంలో తళుకులీనింది. అశ్వత్థామ తెలుగు ప్రోమోతో కిక్కు ఇదిగో ఇక్కడిలా ఫ్లవర్ డిజైన్ సాధారణ సారీలో అమ్మడి మురిపిం మామూలుగా లేదు. మ్యాచింగ్ రవిక దరించి ఆహా అందమంతా ఆమె సొంతమనిపించింది. అమ్మడి మ్యాకప్...స్కిన్..ముఖంలో అందమైన చిరునవ్వు తో కుర్రకారుని ఆకర్షిస్తుంది. ఇక పొడవైన చెవులీలు సంథింగ స్పెషల్ గా హైలైట్ అవుతున్నాయి. చీరందాన్ని మ్యాచ్ చేస్తూ ఎంపిక చేసుకున్న యాక్సరసీస్ ప్రతీది ప్రగ్యా బ్యూటీని అంతకంతకు రెట్టింపు చేస్తుంది. వివిధ భంగిమల్లో కెమెరాకి ఇచ్చిన ఫోజులు యువతని ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది.



Samantha Ruth Prabhu



# పెళ్లి గౌన్ రీమోడల్..

వ్యక్తిగత, వృత్తిపరమైన విషయాలకు సంబంధించి తరచూ వార్తల్లో నిలుస్తుంటారు నటి సమంత తాజాగా ఆమె చేసిన ఓ పని ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అవార్డుల కార్యక్రమం కోసం పెళ్లి గౌనును రీమోడల్ చేయించి ఉపయోగించడం వైరల్ అయ్యింది. సమంత తాజాగా 'ఎల్లే సస్టైనబిలిటీ అవార్డుల' కార్యక్రమంలో పాల్గొన్నారు. ముంబయి వేదికగా జరిగిన ఈ వేడుకలో ఆమె నలుపు రంగు గౌను ధరించి స్టేజ్‌పై హొయలొలికించారు. ఈ ఫొటోలను ఇన్‌స్టాలో షేర్ చేశారు. "ఎల్లే లీడర్స్ ఆఫ్ ఛేంజ్‌గా నన్ను ఎంపిక చేసిన వారందరికీ ధన్యవాదాలు. నాకెంతో ఇష్టమైన గౌనును రీమోడలింగ్ చేయించి ఈ కార్యక్రమం కోసం ఉపయోగించా. దీనిని అందంగా డిజైన్ చేసిన క్రేశాబజాజ్‌కు కృతజ్ఞతలు. నా అలవాట్లను మార్చుకోవడం, జీవనశైలిని మరింత స్థిరంగా చేసుకోవడంలో పాత దుస్తులను రీమోడలింగ్ చేయించడం కూడా ఒకటి. మీరు నాపై చూపిస్తోన్న అభిమానానికి ధన్యవాదాలు" అని రాసుకొచ్చారు. 'ఏమాయచేసావే'తో దగ్గరైన నాగచైతన్య - సమంత పెద్దల అంగీకారంతో 2017లో వివాహబంధంలోకి అడుగుపెట్టారు. అక్టోబర్ 6, 7 తేదీల్లో గోవా వేదికగా హిందూ, క్రైస్తవ పద్ధతుల్లో వీరి పెళ్లి జరిగింది. హిందూ సంప్రదాయం ప్రకారం జరిగిన పెళ్లి తంతులో రామానాయుడి సతీమణి చీరను సమంత రీమోడల్ చేయించి కట్టుకున్నారు. క్రిస్టియన్ వెడ్డింగ్‌లో తెల్లని గౌనును ప్రత్యేకంగా డిజైన్ చేయించుకున్న విషయం తెలిసిందే. వ్యక్తిగత కారణాల రీత్యా 2021లో వీరిద్దరూ విడిపోయారు. ఆనాటి వెడ్డింగ్ గౌనును తాజాగా సమంత నలుపు రంగులోకి మార్పించి ఉపయోగించారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అయ్యింది.

టాలీవుడ్ లోనూ
# కియారా జోరు

బాలీవుడ్ నటి కియారా అద్వాణీ నటుడు సిద్దార్థ్ మల్హోత్రాని ప్రేమించి పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. అప్పటికే సక్సెస్ లో దూసుకుపోతున్న అమ్మడికి వివాహం మరింత కలిసొచ్చింది. గత ఏడాది ఫిబ్రవరిలోనే వివాహం జరిగింది. ఆ తర్వాత అమ్మడు వరుసగా కొత్త ప్రాజెక్ట్ లకు సైన్ లు చేస్తూనే ఉంది. అప్పటికే కియారా చేతిలో పాన్ ఇండియా చిత్రం గేమ్ ఛేంజర్ సెట్స్ లో ఉంది. అందులో నటిస్తూనే మరోవైపు హిందీ సినిమాలు చేసింది. తాజాగా ఇటీవలే వార్ 2 లో కూడా ఎంపికైన సంగతి తెలిసిం ఇందులో అమ్మడు యంగ్ టైగర్ ఎన్టీఆర్ కి జోడీగా నటించనుంది. ఆయనతో పాటు కలిసి యాక్షన్ సన్నివేశాలు చేస్తుంది. అలా ఆర్ ఆర్ ఆర్ తర్వాత ఇద్దరు స్టార్ హీరోలతో ఛాన్స్ అందుకున్న లక్కీ గాళ్ కియారా మాత్రమే. ఈ విషయంలో అమ్మడు పెట్టి పుట్టిందనే చెప్పాలి. జాన్వీ కపూర్ కూడా ఇదే కోవలో కమిట్ అయి చరణ్..తారక్ తో సినిమాలు చేస్తోంది. తాజాగా కియారా సలార్ 2 లోనూ ఎంపికైందంటూ ప్రచారం సాగుతోంది. ఇందులో ప్రభాస్ కి జోడీగా కనిపించనుందని వినిపిస్తుంది. శ్రుతి హాసన్ పాత్ర తొలి భాగంలో పెద్దగా లేని నేపథ్యంలో ఆపాత్రకి ప్రాముఖ్యత ఉంటూనే..మరో మెయిన్ లీడ్ కి కియారాతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఇవి గాక తెలుగులో మరో ఇద్దరు అగ్ర హీరోలతోనూ కాంబినేషన్ సెట్ అవుతున్నట్లు ఫిలిం సర్కిల్స్ లో వినిపిస్తుంది. ఆ వివరాలు త్వరలోనే అధికారికంగా బయటకు రానున్నా యని సమాచారం. అలాగని బాలీవుడ్ ని లైట్ తీసుకోలేదు. అక్కడ ఛాన్స్ వచ్చినా నో అనకుండా సైన్ చేస్తుంది వాస్తవానికి కియారా రెండేళ్ల క్రితం వరకూ వేగంగానే సినిమాలు చేసుకుంటూ వచ్చింది. గత ఏడాది ఒక్క సినిమాతోనే ప్రేక్షకుల ముందుకొచ్చింది. పెళ్లైన ఏడాది కావడంతో గ్యాప్ అనివార్యమవ్వడంతో తప్పలేదు. అయితే సిద్దార్థ్ ని పెళ్లాడిన తర్వాత టాలీవుడ్ లో అందులోనూ ఇక్కడి స్టార్ హీరోలతో వరుసగా అవకాశాలు రావడం విశేషం. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో పెళ్లి కాక ముందే `వినయ విధేయ రామ`లో నటించిన సంగతి తెలిసిందే. కానీ ఆ సినిమా అంచనాలు అందుకోలేదు.

